అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 21 ఫిబ్రవరి 2024 పేజీలు : 04

ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా చేయడం ఎన్నికల అధికారులుగా నాతో పాటు మీ అందరిపై ఉందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశ మందిరంలో ఉదయం, సాయంత్రం వేళల్లో రెండు విడతలుగా ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఫ్లైంగ్‌స్క్వాడ్, ఎన్నికల ఖర్చులు వ్యయాలు, పర్యావేక్షణ కమిటీ, వీడియో సర్వే లైన్స్ టీం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) అకౌంటింగ్ టీం, విఎస్‌టి, వివిటి పర్యవేక్షణ బృందం తదితర సభ్యులు చేపట్ట వలసిన విధివిధానాలనగురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పాల్గొని ఉదయం పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, మధ్యాహ్నం పెనుకొండ, మడకశిర, హిందూపురం నియోజకవర్గాలకు సంబంధించి ఆయా అధికార బృందాలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలలో ప్రతి సూక్ష్మ అంశాలన్ని జాగ్రత్తగా పరిశీలించిఆకలింపు చేసుకోవాలని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో సహకారాలు అందిపుచ్చుకోవాలన్నారు. ఆయా శాసన సభ, పార్లమెంట్ నియోజకవర్గాల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ వేసినప్పటి నుండి ఎన్నికలు ముగిసే వరకు చేసిన ఖర్చుల వివరాలను సమోదుచయాలని, ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 30 రోజుల్లో సదరు వివరాలను అందించాల్సి ఉంటుందన్నారు. ఈ అంశాల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుకు కూడా అవగాహన ఎంతో అవసరమన్నారు. అలాగే సరిహద్దు తనిఖీ కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి అక్రమ మద్యం,నగదు రవాణను అరికట్టాలని, పోలీస్ శాఖ ఉద్యోగులు ఎంతో ఓర్పు సహనంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. అకౌంటింగ్ టీం సభ్యుల వివరాలు షాడో అబ్జర్వేషన్‌రిజిస్టర్‌లో నమోదు చేయాలని, అనంతరం పూర్తి వివరాలను సంబంధిత రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలన్నారు. ప్రచురణ కర్తలు ఎన్నికల ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం నిబంధనలు పాటించాల్సి ఉంటుందన్నారు. అలాగే పలు అంశాలపై అధికారులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఎలాంటి పొపాట్లకు తావివ్వకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, అధికారులు అన్ని విధాలుగా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిఆర్‌ఓ కొండయ్య, పెనుకొండ, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, కదిరి కిరణ్‌కుమార్, అనంతపురం, హిందూపురం ఇన్‌కం ట్యాక్స్ అధికారులు విజయలక్ష్మి, ప్రమీత్, వివిధ టీములకుచెందిన అధికారులు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్లు మైనొద్దీన్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపితో టిడిపి పొత్తు రెండు మూడు రోజుల్లో తేలుతుంది - జెసి ప్రభాకర్‌రెడ్డి

మాట్లాడుతున్న జెసిప్రభాకర్‌రెడ్డి , కార్యక్రమానికి హాజరైన టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు

అనంతపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీతో తెలుగుదేశం పొత్తు రెండుమూడు రోజుల్లో తేలనుందని, టిడిపి అభ్యర్థుల జాబితాలు సిద్ధంగా ఉన్నాయని, టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. తాడిపత్రి నియోజకవర్గ పరిధిలోని పెద్దపప్పూరు మండల కేంద్రంలో మంగళవారం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జెసి ప్రభాకర్‌రెడ్డితోపాటు తాడిపత్రి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఇప్పటికే పెద్ద వడుగూరు యాడికి మండలాల్లో చైతన్య యాత్రను పూర్తి చేసిన విషయం తెలిసింది. పెద్దపప్పూరు మండలంలో ప్రజా చైతన్య యాత్ర ముగింపు సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించిన సందర్భంగా మీడియాతో జేసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. టిడిపి అభ్యర్థుల లిస్ట్ అంతా రెడీగా ఉంది. బిజెపితో రెండు, మూడు రోజుల్లో పొత్తు ఖరారు అయ్యే అవకాశం ఉండడం వల్ల లిస్ట్ కొంత ఆలస్యమవుతుందన్నారు. ఇంకా వైసీపీలోనే టికెట్లు కన్ఫార్మ్ కాలేదు. అక్కడి నుంచి ఇక్కడికి ఇక్కడి నుంచి అక్కడికి మారుస్తున్నారు అని ఆయన వ్యాఖ్యానించారు. టికెట్ వస్తే చాలు గెలుచిపోతాం అన్న భ్రమలో చాలా మంది టిడిపి నాయకులు ఉన్నారు అని జెసి ప్రభాకర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఫోటోగ్రాఫర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా.. మీడియాకే రక్షణ లేదు. మామూలు వ్యక్తులు పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. మీడియాపై ఎవరో నాయకులే చేయించిన దాడి ఇది. ఫ్యాక్షనిస్టులు కూడా అలా కొట్టారు. అంత దారుణంగా కొట్టారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జేసి ఫ్యామిలీకి ఒక ఎంపి, ఒక ఎమ్మెల్యే టికెట్ కావాలని అడిగాం మాకు ఒక్క టికెట్ ఇచ్చానా, పార్టీ కోసం పని చేస్తాం ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా తాడిపత్రి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి మాట్లాడుతూ.. సిద్ధం సభలో ఎక్కడ సీఎం జగన్ తను చేసిన పనులు ఏమి చెప్పుకోలేదు. సీఎం జగన్ బటన్ నొక్కడం తప్ప ఏమిచేయలేదు. గెలిచే వారికే టిడిపి టికెట్ ఇస్తుంది. టిడిపి అధిష్టానానికి మాపై నమ్మకం ఉంటే టికెట్లు ఇస్తుంది అన్నారు. నాకు సీటు ఇవ్వకపోయినా పర్వాలేదు. కానీ మా క ఉటుంబంలో ఎవరో ఒకరైతే కచ్చితంగాపోటీలో ఉంటారు జేసి అస్మిత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

బడుగు బలహీన వర్గాల పక్షపాతి సీఎం జగన్

- ఫ్యాన్ స్పీడులో చేయి పెట్టి చూడు లో కేష్ ఏ మవుతుందో.. - అర్బన్ ఎమ్మెల్యే అనంత

వృద్ధురాలితో ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా పరిపాలనను కొనసాగిస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 40వ డివిజన్ పరిధిలోని ఆజాద్ నగర్‌లో మంగళవారం ఇంటింటికీ వైకాపా కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామి రెడ్డి, అనంతపురం పార్లమెంట్ సమన్వయ కర్త మాలగుండ్ల శంకర్‌నారాయణతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైసీపీ పాలనలో నగరంలో జరిగిన అభివృద్ధి ప్రజల కు సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించే బ్రోచర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డ ప్రజా బలం ఉన్న నాయకుడని, జగన్ అంటేనే ఒక నమ్మకం, ఒక విశ్వాసం అన్నారు. దేశ చరిత్రలో ఏ పార్టీ చేపట్టని విధంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 98 శాతం పైగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతోందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, 56 నెలల పాలనలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పని చేశారన్నారు.

దీంతో ప్రజలంతా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోనే వైసీపీ పాలనలోనే తమకు న్యాయం జరుగుతుంది, రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందన్న విశ్వాసంతో ఉన్నారన్నారు. అదే విశ్వాసంతో రెండు రోజుల క్రితం జరిగిన సిద్ధం సభకు లక్షలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా హాజరయ్యారన్నారు. సిద్ధం సభ విజయవంతంతో తమకు భవిష్యత్తు లేదన్న భయంతో ప్రతిపక్ష పార్టీలు బెంబేలెత్తుతున్నాయన్నారు. నారాలోకేష్ ఫ్యాన్ రెక్కలు విరుస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు.

ఫ్యాన్ పూర్తి స్పీడుతో ప్రజలు తిప్పుతున్నారని, స్పీడుగా తిప్పుతున్న ఫ్యాన్‌లో నారా లో కేష్ ఒక సారి చేయి పెట్టి చూస్తే ఏమవుతుందో తెలుస్తుందన్నారు. గత ఎన్నికల్లో 151 సీట్లు గెలిచామని, రానున్న ఎన్నికల్లో 175 నియోజకవర్గాల గెలుపే మా టార్గెట్ అని స్పష్టం చేశారు. ఉమ్మడి అనంతపురంజిల్లాలో అన్ని స్థానాలు కైవసం చేసుకుని క్లీన్ స్వీప్ చేస్తామని ఆయన స్పష్ట ంచేశారు. అనంతపురం నగరంలో సైతం గతంలో ఎ న్నడూ లేని రీతిలో అభివృద్ధి చేశామని, మరోమారు ప్రజా మద్దతుతో గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలంతా సీఎం జగన్‌వెంట ఉన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో ఎంపి, ఎమ్మెల్యే స్థానాలకు జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి పాలనలో పత్రికా స్వేచ్ఛకు అడుగడుగునా విఘాతం

- మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

అనంతపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త బ్యూరో

నియంత జగన్‌రెడ్డి పాలనలో పత్రికా స్వేచ్ఛకు అడుగడుగునా విఘాతం కలుగుతోందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. మంగళవారం సాయంత్రం ఈ మేరకు ఒకప్రకటన విడుద లచేశారు. కర్నూలులో ఈనాడు కార్యాలయంపై పాణ్యం ఎమ్మెల్యేకాటసాని అనుచరులు మూక దాడికి పాల్పడడం రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలకు సాక్షిభూతంగా నిలుస్తోందన్నారు. వైసీపీ కార్యకర్తల రూపంలో ఉన్న ఉన్మాదులు విచక్షణ మరిచి దాడులు చేయడాన్ని అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించా రు. వైసీపీ ఎమ్మెల్యేలపై పత్రికల్లో వస్తున్న నిజాలను జీర్ణించుకోలేని కాటసాని లాంటి ఫ్యాక్షనిస్టులు అధికార దురహంకారంతో చెలరేగిపోతున్నారన్నారు. జిల్లా కేంద్రంలోనే పత్రికా కార్యాలయాలకు రక్షణ లేకపోతే మారుమూల ప్రాంతాల్లో పనిచేసే జర్నలిస్టుల పరిస్థితి ఏమి కావాలని ఆయన ప్రశ్నించారు. ఆదివారం నాటి రాప్తాడు సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్టు శ్రీకృష్ణపై అమానుష దాడి జరిగి 48 గంటలు గడవక ముందే కర్నూలు ఈనాడు కార్యాలయంపై వైసీపీ రౌడీలు విరుచుకు పడడం పాత్రికేయులను భయాందోళనకు గురి చేస్తోందన్నారు. రాయలసీమలో పత్రికా స్వేచ్ఛపై జరుగుతున్న వరుస దాడులు జగన్ పెత్తందారి మనస్తత్వానికి అద్దం పడుతున్నాయని కాలవ దుయ్యబట్టారు. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి దాడులకు ఉసిగొల్పిన ఎమ్మెల్యేకాటసాని రాంభూపాల్‌రెడ్డిని తక్షణమే అరెస్టు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా

లబ్ధిదారులకు రూ.3.97 కోట్ల లబ్ధి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి మంగళవారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా కింద అక్టోబర్, డిసెంబర్-23 త్రైమాషికంలో వివాహం చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేసే కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని విసి హాల్ నుండి ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర రజక కార్పోరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, ఎడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఉమాదేవి, సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్‌రావు, డిటిడబ్ల్యుఒ రామాంజినేయులు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, లబ్ధిదారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ జిల్లాలో వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా కింద అక్టోబర్, డిసెంబర్-23 త్రైమాషికంలో వివాహం చేసుకున్న అర్హులైన 523 మంది లబ్ధిదారులకు 3.97 కోట్ల లబ్ధి కలగడం జరిగిందన్నారు. ఇందులో ఎస్‌సి కేటగిరి (ఇంటర్ క్యాస్ట్ కింద ముగ్గురు) కింద 138 మంది లబ్ధిదారులకు కోటి 41 లక్షల 60 వేల రూపాయల లబ్ధి జరిగిందన్నారు. ఎస్‌టి కేటగిరి కింద 14 మంది లబ్ధిదారులకు 14 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. అలాగే బిసి కేటగిరి (ఇంటర్‌క్యాస్ట్ కింద ముగ్గురు) కింద 261 మంది లబ్ధిదారులకు 1 కోటి 32 లక్షల 75 వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. మైనార్టీ కేటగిరి కింద (ఇంటర్‌క్యాస్ట్ కింద ఇద్దరు) కింద 91 మంది లబ్ధిదారులకు 93.40 లక్షల రూపాయల లబ్ధి కలిగిందన్నారు. వికలాంగుల కేటగిరి కింద 10 మంది లబ్ధిదారులకు 15 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. బిఒసిడబ్ల్యుడబ్ల్యుబి కింద ఒకరికి 40 వేల రూపాయల లబ్ధి కలిగిందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు, దివ్యాంగుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు వైఎస్ఆర్ కళ్యాణమస్తు, మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు వైఎస్ఆర్ షాదీతోఫా కింద ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందన్నారు.

చెక్కు అందచేస్తున్న జిల్లా కలెక్టర్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా ఆర్థిక సహాయాన్ని జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు 3.97 కోట్ల మెగా చెక్కును కలెక్టర్, జెడ్‌పిచైర్‌పర్సన్, తదితరులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు తమ అభి ప్రాయాలను తెలియచేశారు. ఇందులో భాగంగా బుక్కరాయసముద్రం రోటరీపురం గ్రామానికి చెందిన అపర్ణ భర్త మనోహర్‌కి వైఎస్ఆర్ కళ్యాణమస్తు ఆర్థిక సాయం అందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అనంతపురం ప్రాంతానికి చెందిన నసీమా భర్త చాంద్‌బాషకి వైఎస్ఆర్ షాదీ తోఫా పథకం ద్వారా ఆర్థిక సాయం అందించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం ఇలా ఆర్థిక సహాయం అందించడం పట్ల ఎంతో ఆనందంగా వుందని, పేద ఆడపిల్లలకు అండగా నిలుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి వారు కృతజ్ఞతలు తెలియచేశారు.

26న అనంతపురంలో కాంగ్రెస్ ఎన్నికల శంఖారావ బహిరంగ సభ

-హాజరుకానున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్.షర్మిల రెడ్డి

-విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్

ఉరవకొండ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఈనెల 26వ తేదీన సోమవారం మధ్యాన్నం 3 గంటలకు జిల్లా కేంద్రం అనంతపురంవద్ద కాంగ్రెస్ పార్టీ ఎన్నికల శంఖారావ బహిరంగ సభ జరుగుతుందని ఈ సభకు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలరెడ్డి, అగ్రనేతలు, ఎన్.రఘువీరారెడ్డి, మాణిక్యం ఠాకూర్ తదితరులు హాజరవుతారని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ తెలిపారు. పట్టణంలోని స్థానిక సత్యం కన్వెన్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పార్టీ జిల్లా అధ్యక్షులు బి.ప్రతాప్‌రెడ్డి ఇతర నాయకులతో కలిసి మాట్లాడారు. అనంతపురం నుండే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల శంఖారావాన్ని పూరించబోతోందని ఇక్కడి నుండే దేశానికి, రాష్ట్రానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఏంచేయబోతోందన్న ఎన్నికల ఎజెండాను వివరించనుందన్నారు. పాలకులు ప్రజలను విస్మరించి తమ గొప్పలకే రాజకీయం, ఎన్నికలు అనుకునే పరిస్థితుల్లో ఉన్నారని విమర్శించారు. బిజెపీ దేశంలో కుచ్చిత రాజకీయాలు చేస్తూ సామాన్యుడు రాజకీయాల్లో లేకుండా చేసే ప్రయత్నం చేస్తోందన్నారు. ఇలాంటి పరిస్థితి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా ఉండబోతోందన్నారు. బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాస్వామ్య వాదులు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జ్ పొడపాటి రామానాయుడు, డీసీసీ ఉపాధ్యక్షుడు వడ్ల ఆంజినేయులు, ప్రధాన కార్యదర్శి సోనియా శీనా, బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేగటి చెన్నప్ప, సీనియర్ నాయకులు కె.వి.వన్నూరుస్వామి, బ్యాళ్ల శివప్రసాద్, పట్టణ అధ్యక్షులు టి.సుధాకర్, వజ్రకరూరు మండల కన్వీనర్ శ్రీకాంత్ వర్మ, నాయకులు అమర్‌నాథ్, మురళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క ఛాన్స్‌తో ప్రజల ఇబ్బందులు

- వచ్చే ఎన్నికల్లో అధికారం టిడిపిదే
- కుల మతాల మోజులో పడవద్దండి
- సమర్ధవంతమైన నాయకత్వాన్ని బలపర్చండి
- టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

పార్టీలో చేరిన వారితో కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

.ప్రజలందరినీ మోసం చేసి ఒక్క ఛాన్స్ ఇవ్వండని ప్రజలను ప్రాదేయపడి అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాలను నిండా ముంచేశారని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ విమర్శించారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 18, 19, వార్డులకు చెందిన కాంగ్రెస్, వైఎస్ఆర్‌సిపి నాయకులు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారందరికీ కందికుంట కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్ చేసిన మోసాలను బరించ లేక సాగనంపడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని ఆయన పాలనలో ఏ వర్గం సంతోషంగా లేదన్నారు. ముస్లిం మైనార్టీలకు తెలుగుదేశం పార్టీ ఎంతో మేలు చేసిందని వైకాపా ప్రభుత్వం మాత్రం ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. మంత్రులకు విద్య అర్హతలు లేవుకానీ ముస్లిం మైనార్టీ సోదరులకు దుల్హాన్‌పథకానికి 10వ తరగతినిబంధనలు పెట్టడం ఎంత వరకు సమంజసమో తెలపాలన్నారు. కుల మతాల మోజులో పడవద్దండని సమర్ధవంతమైన నాయకత్వాన్ని బలపర్చాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తన గెలుపుకు ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున అండగా ఉంటారని, ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఐదేళ్లకు వచ్చే కొత్త అభ్యర్థులు వస్తుంటారని, ఆవేశాలకు, ఆందోళనకు గురి కావద్దన్నారు. ప్రజల్లోకి వెళ్లి విస్తృతంగా పర్యటిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోయంబత్తూర్‌లో శ్రీసత్యసాయి మొబైల్ ఆసుపత్రి సేవలు ప్రారంభం

జెండా ఊపి మొబైల్ ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఆర్.జె.రత్నాకర్

పుట్టపర్తి రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

తమిళనాడులోని కోయంబత్తూర్‌లో శ్రీసత్యసాయి మొబైల్ ఆసుపత్రి సేవలు ప్రారంభమైయ్యాయి. మంగళవారం శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఈ మొబైల్ ఆసుపత్రి ద్వారా వెనుకబడిన వర్గాల ప్రజలను మెరుగైన వైద్య సేవలందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ ఆసుపత్రిలో దంత, కంటి, ఎక్స్‌రే తదితర పరీక్షలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ వైద్య సేవలను మరింతగా వ్యాప్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు, సాయి భక్తులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 20-02-2024 PM 10:35 Page 1

విలేకరులపై దాడి అమానుషం... బండి క్రిష్టప్ప

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

బండి క్రిష్టప్ప ఫైల్‌ఫోటో

వృత్తిలో భాగంగా అనంతపురం జిల్లాలో గత ఆదివారం జరిగిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం సభకు వార్త సేకరణకు వెళ్లిన ఏబిఎన్ విలేఖరి కృష్ణ పై దాడి అమానుషమని, ఇది అమానీయ కోణమని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి తరుపున తీవ్రంగా ఖండిసునతన్నట్లు ఆ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప తెలిపారు. మంగళవారం రాయదుర్గం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, ఇతర సభ్యులతో కలిసి మాట్లాడుతూ జీవనోపాధి కోసం వృత్తిలో కొనసాగుతున్న విలేఖరుల పై దాడిని కుల,మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. బాధిత విలేఖరికి ఏదైన జరగరాని విపత్కర సంఘటన చోటు చేసుకుంటే ఆయన పై ఆధారపడ్డ కుటుంబ సభ్యులు పరిస్థితి ఏంటని అందరూ ఆలోచించాలని ఆయన చెప్పారు. ఏబిఎన్, ఆంధ్రజ్యోతి, టివి5, ఈనాడు, ఈటివి తదితర ప్రింట్, ఏలక్ట్రానిక్ మీడియా యాజమాన్యాల ఆదేశాలు, సూచనల మేరకు విలేకరులు పనిచేస్తారే తప్ప రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా చేయరు కదా అని ఇది అందరూ గుర్తిస్తే బాగుటుందని ఆయన అన్నారు. విలేఖరులు ప్రజలకు, రాజకీయ ఎపార్టీలకు అనుసంధానకర్తలుగా పనిచేస్తూ నిత్యం ప్రజా సమస్యలు వెలికితీస్తూ వాటి పరిష్కారం కోసం అటు అధికార పార్టీ, ఇటు పోరాటాలు చేసే ఆయా ప్రతిపక్ష పార్టీలకు సందానకర్తలగా నిలుస్తున్నారని అటువంటి సామాజిక సేవ కర్తలపై దాడికి కారకులైన వైకాపా నాయకులు, కార్యకర్తలు బాధితుడికి తక్షణం క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వార్తా సేకరణలో భాగంగా నిమగ్నమైన విలేఖరులపై బౌతిక దాడులకు పాల్పడే వైకాపా, తెదేపా, జనసేన, బిజెపి తదితర రాజకీయ పార్టీల కార్యకర్తలు, నాయకులు వల్ల రాజకీయ పార్టీలు ప్రజల సానుభూతి కోల్పోతాయని ఆయన చెప్పారు. ఇలాంటి ఘటనలతో రాజకీయ పార్టీలపై వ్యతిరేకత వ్యక్తం అవుతుందని ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఆయా పార్టీల అధినేతలు, కార్యకర్తలు, నాయకులు దిశా, నిర్దేశం చేస్తూ అదుపు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సంఘటనపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు తక్షణం స్పందించి బాధిత విలేకరులకు న్యాయం చేయాలని వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు, సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు అజయ్‌టైలర్ రఘు, గిడ్డ తిప్పేస్వామి, నిక్కర్ హనుమంతు, మిత్రులు, న్యాయవాసులు సూర్యజాన్సన్, రఘునాయక్, చిరు వ్యాపారి గాజుల భీమరాజులు తదితరులు పాల్గొన్నారు.

అన్న సంతర్పణకు విరాళం... వాల్మీకి సంఘం అధ్యక్షులు....

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:


శివ స్వాములకు విరాళం ఇస్తున్న బండి

శివ మాలధారణ స్వాములకు వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్వర్యంలో అధ్యక్షులు ఇతర సభ్యులు శివ స్వాములకు విరాళం వితరణ చేశారు. మంగళవారం రాయదుర్గం పట్టణంలోని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్పను శివ మాలాధారణ స్వాములుకలిసి పూజలు తదితరఅంశాలపై ఆయనకు వివరించారు. మాలధారణ స్వాములు తెలిపిన అంశాలపై సంతృప్తి చెందిన ఆయన ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్‌టి.సిద్దప్ప, ఉపాధ్యక్షులు మలకన్న ఇతర సభ్యులతో చర్చించి అన్న సంతర్పణ కోసం మాలాధారణ శివ స్వాములకు రూ.10,100లు విరాళం అందజేశారు. తాము విరాళం అడిగిన వెంటనే వాల్మీకి సంక్షేమ సేవా సమితి కమిటి సభ్యులతో చర్చించి ఆ సంఘం తరుపున అన్నసంతర్పణకు విరాళం అందించినందుకు శివ మాలాధారణ స్వాములు బండికి, కమిటి సభ్యులకు అభినందనలు తెలిపారు.

ఫోటో జర్నలిస్టు కృష్ణపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం...

భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలి...పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్

కణేకల్లు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

ఆంధ్రజ్యోతి ఫోటో విలేఖరి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ డిమాండ్ చేశారు. కణేకల్లు నందు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడు వద్ద నిర్వహించిన సిద్ధం భహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై వైకాపా మూకలు దాడి చేయడం అత్యంత దుర్మార్గపు చర్యలని, పిరికి పందల చర్యఅని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాద్యక్షుడు మల్లెల ప్రసాద్ పేర్కొన్నారు. విధి నిర్వాహణలో ఉన్న ఫోటో గ్రాఫర్ పై దాడి చేయడం అత్యంత బాధాకరమన్నారు. ప్రజాస్వామ్య వాధులు ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తక్షనం చర్యలు తీసుకోవాలని, పోలీసులు కేసు నమోదుచేసి నిష్పక్షపాతంగా విచారణజరిపి బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని మల్లెలప్రసాద్ డిమాండ్‌చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరుగకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థపై ఉందన్నారు. ఈదాడి సంఘటనను ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఖండిస్తుందన్నారు.

విలేకరులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ కళ్యాణదుర్గం నియోజకవర్గం విలేకరులు మంగళవారం అంబేద్కర్ విగ్రహం నుంచి టి.సర్కిల్, గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయ అధికారికి, టౌన్ స్టేషన్‌లో ఏఎస్ఐకి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. జర్నలిస్టులకు న్యాయం చయోలని, దోషులను భవిష్యత్తు జర్నలిస్టులపై దాడులు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

వేపులపర్తిలో జగనన్న ఆరోగ్య సురక్ష

బ్రహ్మసముద్రం పిబ్రవరి 20 ప్రభాతవార్త,

ఆరోగ్య సురక్ష కార్యక్రమం దృశ్యం

మండంలోని వేపుల పర్తి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కన్వినర్ బసవరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల అత్యంతశ్రద్ధతో ఉన్నఊరిలోనే ప్రజలకు అవసరమైన ఆరోగ్య సూచనలు వ్యాదికి సంభందించిన మందులను ప్రజలకు అందించాలన్న ఉద్దేశంలో చేపట్టిన కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం తహశీల్దార్ ఈశ్వరయ్య వేపులపర్తిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.పోలింగ్ కేంద్రంలో వసతులు కరెంట్ సంభందిత సౌకర్యాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు అల్తాఫ్,రాధారాణి, పంచాయితీ కార్యదర్శి సత్యమ్మ,వైధ్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నివాళులు అర్పించి సంతాపం తెలిపిన మెట్టు...

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

నివాళులర్పిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

గొడిసెలపల్లి గ్రామానికి చెందిన బోయ ఎర్రిస్వామి (47) అనారోగ్యానికి గురై సోమవారం రాత్రి మరణించారు. మంగళవారం ఈ సమాచారం తెలుసుకున్న వైకాపా రాయదుర్గం సమన్వయకర్త, ఏపిఐఐసి మాజీ ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి గ్రామానికి చేరుకొని వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, జిల్లా స్టిరింగ్ కమిటి సభ్యులు రవీందర్‌నాథ్‌రెడ్డిలతో కలిసి మృతుడి బౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కలుసుకొని ధైర్యంగా జీవనం ముందుకు కొనసాగించాలని సూచనలిస్తూ ఆ భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుకుంటున్నానని సంతాపం వ్యక్తం చేస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంత్యక్రియలకు తక్షణ ఆర్థిక సహాయంగా మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10,000లు పార్టీ శ్రేణులతో కలిసి తక్షణ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సింగల్ విండో అధ్యక్షులు బండి వెంకటరెడ్డి, వైయస్ఆర్‌సీపీ శ్రేణులు ఉన్నారు.

74ఉడేగోళం గ్రామస్థులతో మెట్టు ఆత్మీయ సమావేశం...

రాయదుర్గం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

గ్రామస్థులతో మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి...

మండల పరిధిలోని 74ఉడేగోళం గ్రామంలో మంగళవారం ఏపిఐఐసి మాజీ ఛైర్మెన్ , వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, శ్రీ మద్యానేశ్వరస్వామి కమిటి అధ్యక్షులు బసవరాజు, మాజీ సర్పంచ్ తెలుగుదేశం నాయకుడు గురుసిద్దప్ప సమావేశమై తనకు ఈసారి మీరందరూ ఐఖ్యమత్యంగా మద్దతు తెలపాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాపై నమ్మకం ఉంచి రాయదుర్గం వైకాపా అభ్యర్థిగా నన్ను ప్రకటించాడని, కావున నా గెలుపుకు సహకరించి నన్ను గెలిపించాలని కోరారు. జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందరి కృషితోనే రాయదుర్గంలో వైకాపా జెండాను ఎగురవేసేందుకు సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. అందరూ కష్టపడి పార్టీ గెలుపుకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొని ఉపేంద్రారెడ్డి, జడ్పిటిసి హోన్నే మల్లికార్జున, ఉడేగోళం వైకాపా నాయకులు మహానంది, అప్పాజి, జయన్న, ధరనేష్, అరుణ్‌కుమార్ తదితర కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బ్లాక్ ఫంగస్ బాధితుడికి ఆర్థిక సాయం..

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

సహాయం అందజేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ఎనమలదొడ్డి గ్రామానికి చెందిన బోయ మహదేవ కరోనా సమయం నుంచి బ్లాక్ ఫంగస్ ఎ్యాధితో బాధపడుతండేవాడు. కుటుంబ పోషణ కూడా కష్టంగా మారడంతో పలుమార్లు ఉపాధ్యాయుడు బద్దేనాయక్ చేయూత అందించారు. కర్ణాటకలోని బెంగుళూరులో బ్లాక్ ఫంగస్‌కు వైద్య చికిత్స అవసరమైంది. దీంతో మంగళవారం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బద్దేనాయక్‌ను సంప్రదించగా స్పందించిన ఆయన తన మిత్రుడు చారిటబుల్ ట్రస్టు సభ్యులు సురేష్, లో కేష్, బంగారు షాపు హరి, కళ్యాణదుర్గం ఎక్స్ ప్రెస్ ఎడిటర్ తలారి చంద్రశేఖర్‌లతో కలిసి బాధితుడు బోయ మహదేవకు రూ.20వేల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బద్దేనాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న పేద ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో విద్యా వైద్యంతో ఎవరు ఇబ్బంది పడకూడదు అన్నదే ఇన్ఫినిటీ చారిటుబల్ ట్రస్టు లక్ష్యం అన్నారు.

చిరుతదాడిలో దూడమృతి

బ్రహ్మసముద్రం పిబ్రవరి 20 ప్రభాతవార్త,

చనిపోయిన దూడను పరిశీలిస్తున్న ఫారెస్ట్ ఆఫీసర్

మండంలోని పాలవెంకటాపురంలో రైతు చిత్తప్ప వ్యవసాయతోటలో చిరుతదాడిలో ఎనుముదూడ మృతి చెందింది.విషయంను ఫారెస్ట్ అఫీసర్ సుబ్రమణ్యంకు తెలుపగా మృతిచెందిన దూడను పరిశీలించి దూడ చిరుతదాడిలో మృతిచెందినట్టు గుర్తించారు చిరుతదాడిలో మృతి చెందిన దూడ పదివేలరుపాయల వుంటుందని ఫారెస్ట్ అఫీసర్ తెలిపారు.

ప్రారంభమైన శ్రీ దేవమ్మదేవి జాతర....

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొళగనహాళ్లి గ్రామంలో శ్రీదేవమ్మదేవి ఊరుదేవర జాతర మంగళవారం ఉదయం ప్రారంభమైంది. వేదావతి హగరిలో పవిత్ర గంగాజలంతో అమ్మవారిని అభిషేకించి సాయంత్రం గ్రామంలో గ్రామదేవత విగ్రహాన్ని గ్రామస్థులు ఊరేగింపు నిర్వహించారు. రాత్రి అమ్మవారికి కుంబాల మహోత్సవం నిర్వహించి బుధవారం వేకువజాము వరకు కుంబాల మహోత్సవం జరుగుతుందని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చుట్టు ప్రక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులఉ హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

జర్నలిస్టుపై దాడి అప్రజాస్వామ్యం

చిలమత్తూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

వినతిపత్రం అందచేస్తేన్న జనసేన నాయకులు

రాప్తాడు సిద్ధం బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి అప్రజాస్వామ్యమని ఈ దాడిని మండల జనసేన పార్టీ తరుపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కారా్యలయంలోని సీనియర్ అసిస్టెంట్ వన్నురప్పకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఎవి రమణ, మండల అధ్యక్షులు చిన్న ప్రవీణ్, ఉపాధ్యక్షులు వెంకటశివ, లక్ష్మణమూర్తి, ప్రధాన కార్యదర్శి కె.హరి, జయచంద్ర, కార్యదర్శి రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవ వేడుకలకు రండి

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

వేణురెడ్డికి ఆహ్వాన పత్రిక అందచేస్తున్న ట్రస్ట్ చైర్మన్ నవీన్

పట్టణంలోని శ్రీపేటా వేంకటరమణస్వామి బ్రహ్మరథోత్సవ వేడుకలకు ట్రస్ట్ చైర్మన్ భగీరథ నవీన్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. ముఖ్యనాయకులు, అన్ని వర్గాల ప్రముఖులకు స్వయంగా కమిటీ సభ్యులు వెళ్లి ఆహ్వానపత్రికలు అందిస్తున్నారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయానికి వెళ్లి నాయకులు గుడ్డం పల్లి వేణురెడ్డిని ఆహ్వానించారు. అదేవిధంగా ఆ పార్టీ ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ నివాసానికి వెళ్లి ఆహ్వాన పత్రిక అందచేశారు. కాగా ప్రాకారోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవ మూర్తులను పల్లకిపై అధిష్టించి గోవింద నామస్మరణ మధ్య ఉత్సవం నిర్వహించారు.

ఎంపి అభ్యర్థి శాంతమ్మకు ఆహ్వాన పత్రిక అందచేస్తున్న దృశ్యం

భారీగా కర్ణాటక మద్యం పట్టివేత

- నిందుతున్ని అదుపులోకి తీసుకోని కారు సీజ్ చేసిన పోలీసులు

కంబదూరు,పిబ్రవరి 20,ప్రభాతవార్త:

మద్యాన్ని పట్టుకున్న దృశ్యం

కర్ణాటక నుండి ఆంధ్రప్రదేశ్‌కు అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసుకు సంభందించి డీఎస్పి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ కంబదూరు మండల పరిధిలోని కర్తనవర్తి క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేపడుతుండగా ఎరుకల అనిల్ అనే వ్యక్తి కారులో కర్ణాటక మద్యాన్ని తరలిస్తుండగా కారు సీజ్ చేసి నిందుతున్ని అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్పి శ్రీనివాసులు మీడియాకు వెల్లడించారు.20 బాక్సులు టెట్రా ప్యాకెట్లు కర్ణాటక మద్యం పట్టుపడగా అందులో 1875 టెట్రా ప్యాకెట్లు ఉన్నట్లు ఆయన తెలిపారు.సుమారు వీటి విలువ 80 వేలు ఉంటుందన్నారు.ఈ కేసుకు సంభందించిన నిందుతుడిని రిమాండుకు పంపినట్లు పోలీసులు తెలియజేశారు.ప్రత్యేకంగా చాకచక్యంగా వ్యవహరించిన కళ్యాణదుర్గం సిఐ నాగరాజును,కంబదూరు ఎస్ఐ ఆంజనేయులును,స్పెషల్ బ్రాంచ్ పోలీసులను డిఎస్పి అభినందించారు.ఏపిలో ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో కర్ణాటక మద్యం అక్రమంగా రవాణా చేసే వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని అయన హెచ్చరించారు.అనంతపురం డిఎస్పి శ్రీనివాసులు పోలీసులతో కలసి కర్ణాటక గల సరిహద్దు చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు.

విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్‌పై దాడి అప్రజాస్వామికం

-దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోండి

-జర్నలిస్టుల ఆధ్వర్యంలో లేపాక్షిలో ర్యాలీ

లేపాక్షి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న దృశ్యం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాప్తాడులో నిర్వహించిన సిద్ధం బహిరంగసభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్‌పై దాడి అప్రజాస్వామికమని అఖిలపక్షం నేతలు, మండల విలేకరులు పేర్కొన్నారు. మంగళవారం లేపాక్షి జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో విలేకరిపై దాడికి నిరసనగా ర్యాలీ నిర్వహించారు. నంది విగ్రహం నుండి స్థానిక అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం మండల కన్వీనర్ జయప్ప, సిపిఐ మండల కార్యదర్శి శివప్ప, కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు రామాంజినేయులు, సిపిఎం ప్రవీణ్‌కుమార్, బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ బాబావలి, టిఎస్ఎస్ఎఫ్ అభి, తదితరులు మాట్లాడుతూ బాధ్యతాయుతమైన విలేకరిపై వైకాపా గుండాలు దాడి చేయడం శోచనీయమన్నారు. ఆంధ్రజ్యోతి విలేకరి ఫోటోలు తీయడం తప్పా అని ప్రశ్నించారు. వైకాపా నాయకులు, కార్యకర్తల ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయన్నారు. విలేకరులపై దాడులు చేస్తే తీసుకోవాల్సిన చర్యలు ఏవైతే వున్నాయో వాటిని వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు విలేకరులపై దాడులు చేసిన వైకాపా గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం పోలీసుస్టేషన్‌లో వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గోవర్ధన్‌బాబు, సందీప్‌కుమార్, శివకుమార్, ఆనందప్ప, నాగభూషణ, అశోక్, నాగేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, షెక్షావలి, బయన్నపల్లి రవి, చంద్రశేఖర్‌గౌడ్, శ్రీరామ్‌రెడ్డి, బిజెపి అసెంబ్లీ విశ్వకర్మ యోజన కో ఆర్డినేటర్ బద్రి, లేపాక్షి కాంగ్రెస్ అధ్యక్షులు సదురుద్దీన్‌ఖాన్, సిపిఎం నరసింహులు, సిపిఐ నాయకులు గౌతమ్, అఖిలపక్ష నేతలు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ప్రారంభం

పథకాలను వివరిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండల పరిధిలో దుద్దేకుంట గ్రామంలో ఉరవకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగా ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాలలో మహిళలకు టిడిపి ప్రవేశ పెట్టిన మినీ మేనిఫెస్టో అంశాలపై అవగాహన కల్పించారు. తల్లికి వందనం ద్వారా ఇంటిలో చదువుతున్న ప్రతి ఒక్కరికీ 15వేలు, ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతి నెల 1500 రూపాయలు, అన్నదాతలకు ఏటా 20వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువతకు యువగళం ద్వారా ఉద్యోగాల కల్పన దీపం పథకం ద్వారా ఏటా మూడు ఉచిత సిలెండర్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ వైస్ ఎంపిపి తిమ్మప్ప, వీరాంజినేయులు, నాగరాజు, రామాంజినేయులు, మహేష్, వాల్మీకి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాలెంటీర్లకు వందనం కార్యక్రమం

బెలుగుప్ప, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ప్రశంసా పత్రాలు అందజేస్తున్న విశ్వేశ్వర్‌రెడ్డి

మండల కేంద్రంలో స్థానిక తహశీల్దారు కార్యాలయంలో వాలెంటీర్లు అవార్డులను అందజేశారు. ఈ సమావేశానికి ఎంపిపి పెద్దన్న హాజరై అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఉరవకొండ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో అవార్డులను, ప్రశంసా పత్రాలను అందజేశారు. మండలంలో వాలెంటీర్లకు సేవా మిత్ర 118 మంది,సేవా రత్నకు 5 మందికి వచ్చాయని ఈఆర్‌డిఓ మాధవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విశ్వేవ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ ఐదు సంవత్సరాలలో వాలెంటీర్లు ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించడానికి ఎంతో కష్టపడ్డారని, వారు కరోనా సమయంలో సైతం సేవలు అందించారన్నారు. వాలెంటీర్ల సేవలు అనేది ప్రజలందరూ సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. వాలెంటరీ వ్యవస్థ ప్రపంచంలో లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చూసి పక్క రాష్ట్రాలు చూసి వాలెంటరీ వ్యవస్థను ఏర్పాట చేస్తామని తెలిపారు. 18న జరిగిన సిద్ధం సభకు 10 లక్షల మంది రావడం ఎంతో 2024 ఎన్నికలకు శుభ సూచకమని, ప్రతిపక్ష పార్టీలన్నీ సిద్ధం సభను చూసి భయపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుప్పవతి, వైస్ ఎంపిపి వెంకటరెడ్డి, నక్కలపల్లి సర్పంచు రామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ముత్యాలు రెడ్డి, బిసి కార్పోరేషన్‌డైరెక్టర్ రామాంజినేయులు, మండల అధ్యక్షులు చిన్న మచ్చన్న, సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, ప్రజా ర్పతినిధులు వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మోపిడిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

- 411 మందికి వైద్య పరీక్షలు మందుల పంపిణీ

ఉరవకొండ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రచారం కార్యక్రమంలో వైద్యులు సిబ్బంది

రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు

మండల పరిధి లోని మోపిడి గ్రామంలో మంగళవారం రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం జరిగింది. పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ పావని, డాక్టర్ వెంకటేష్‌నాయక్, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ తేజాప్రతిమ, కంటి వైద్య నిపుణులు డాక్టర్ చందన బృందం 411 మంది రోగులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఫార్మసిస్టు మంగమ్మ, సీహెచ్ఓలు భారతి, హెబ్జిబా, హిమబిందు, రూప, నాగస్వరూప, ఏఎన్ఎంలు సలీమా, అనూష, లలిత, హేమలత, ఆరోగ్య క

03ATP20_03ATP20.qxd 21-02-2024 AM 12:17 Page 1

జగన్‌ను సాగనంపడానికి ప్రజలు సిద్ధం
- మీడియా సమావేశంలో టిడిపి నేత కందికుంట

కదిరి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఒక్క అవకాశంతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి టిడిపి నేత నారా చంద్రబాబునాయుడుపై అనవసరంగా విమర్శలు గుప్పిస్తున్నారని, త్వరలో జరిగే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, టిడిపి నియోకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెకంకట ప్రసాద్ ఆరోపించారు. మంగళవారం పట్టణంలో ఆయన నివాసంలో ఏర్పా టు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నిర్వహించిన సిద్ధం సభలో జర్నలిస్టుపై దాడి అనాగరికమైన చర్య అని పూర్తిస్థాయిలో ఖండిస్తున్నట్లు తెలిపారు. సిద్ధం సభలో ఆలోచన చేయకుండా చంద్రబాబునాయుడుపై ఇష్టాను సారంగా విమర్శలు గుప్పించడం తగదన్నారు. నాలుగున్నర సంవత్సర కాలంలో ప్రజలకు ఏం చేశామో.. సజ్జల ముందుకు వచ్చి మాట్లాడితే బాగుంటుందన్నారు. వారంలో సిపిఎస్ రద్దు చేస్తామని ప్రగల్భాలు పలికిన సీఎం జగన్‌మో హన్‌రెడ్డి ఎందుకు ఆ హామీని విస్మరించారో తెలపాలని డిమాండ్ చేశారు. ఏడు సార్లు కరెంటు చార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం మోపారని తెలిపారు. ఇంటిలో ఎంత మంది చదువుకునే పిల్లలు ఉంటే అందరికీ అమ్మఒడి ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించారని విమర్శలు గుప్పిం చారు. 25 ఎంపీ సీట్లు ఇస్తేప్రత్యేక హోదా సాధించుకుంటామని బహిరంగంగా తెలిపిన జగన్ ఎందుకు హోదాకోసం పోరాడలేదని హెచ్చరించారు. సొంత చెల్లి రోడ్డుకెక్కి ప్రశ్నిస్తున్నారని దీనికి సమాధానం చెప్లాపని డిమాండ్ చేశారు. పోలవరం ఏ స్థాయిలో ఉందో తెలపలేకపోతున్నారని ఇరిగేషన్ మంత్రి ఎవరో కూడా తెలియదని ఎద్దేవా చేశారు. నాలుగున్నర సంవ త్సరాల్లో జగన్‌చేసింది శూన్యమని,నియోజకవర్గంలో చెర్లోపల్లి జలాశయాన్ని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మద్యపాన నిషేదంచేసే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగుతామని, ఉత్తర ప్రగల్భాలు పలికిన జగ న్‌మోహన్‌రెడ్డి ఎందుకు ఆ హా మీని విస్మరించారో ర్పజలకు తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలతోపాటు జర్నలిస్టు లు కూడా వైకాపా ప్రభుత్వాన్ని తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సజ్జల మాట్లాడుతున్న తీరు సరిగా లేదని ఆక్షేపించారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాను చిత్తుగా ఓడించడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంతికుంట వెంకట ప్రసాద్

శ్రీ సీతారాములవారి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న కందికుంట

నల్లచెరువు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఉభిచెర్ల గ్రామ పంచాయతీలోని గోర్లవాండ్లపల్లి గ్రామంలో మంగళవారం గ్రామస్తుల ఆహ్వానం మేరకు పున:నిర్మానం చేసిన శ్రీసీతారాముల వారి విగ్రహ ప్రతిష్ఠ మరియు ద ్వజస్థంభం ప్రతి ష్ఠ పూజా కార్యక్రమానికి కదిరి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. శ్రీసీతారాముల వారి విగ్రహ ప్రతిష్ఠ అనంత రం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వ హించి కందికుంట వెంకటప్రసా ద్‌కు తీర్థప్ర సాదాలు అందజేశారు. విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో కందికుంటతో పాటు టిడిపి మండల కన్వీనర్ రాజశేఖర్, పట్టణ నాయకులు అహ్మద్ అలీ, శంక ర, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీసీతారాముల వారి దర్శనం చేసుకు న్నారు.

విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న కందికుంట వెంకటప్రసాద్

ఫోటోగ్రాఫర్‌పై దాడి చేయడం సిగ్గుచేటు

నంబులపూలకుంట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై జరిగిన దాడిని ఖండిస్తూ మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలోని మూడురోడ్ల కూడలి నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా తహసిల్దార్‌కు వినతీపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, మీడియాపై దాడులు జరగకుండా విలేకరుల కు ర క్షణ కల్పించాలని, ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేయడం అమానవత్వం అని, దాడి చేసిన వారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌నాయుడు, దండే గంగశేఖర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ దండే రవి, శ్రీరాములునాయుడు, పాల్‌రెడ్డి, గంగులప్ప, నరసింహులు, విజయ్‌కుమార్ యాదవ్, పాలగిరి మౌలాసాబ్, వేణుగోపాల్‌రెడ్డి, వంకమద్ది రవి, బిసి సెల్ రవి, మహేంద్రనాయుడు, వెంకటరెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన తారురోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే

తనకల్లు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చీకటిమానిపల్లి నుండి సిజి ప్రాజెక్ట్ రోడ్డు నుండి బాబేనాయక్ తండా వరకు రూ. 118 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన తారు రోడ్డును మంగళవారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి చేతు ల మీదుగా ప్రారంభించడం జరిగిం ది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచిచన తర్వాత గతంలో ఎన్నడూ జరగనటువంటి అభివృద్ధిని కేవలం నాలుగున్నర సంవత్సరాల కాలంలోనే చేశామన్నారు. కదిరి నియోజకవర్గంలో మారుమూల గ్రామాలకు 100 సంవత్సరాల పాటు మన్నిక కలిగిన రహదారులను నిర్మించామని, నేడు బాబేనాయక్‌తండాకు రూ. 118 లక్షలతో మరో మంచి రోడ్డు నిర్మించుకొని ప్రారంభించుకుంటున్నామన్నారు. జగనన్న అభివృద్ధి, సంక్షేమం రెండు రెండు కళ్ళుగా భావించాడు కాబట్టే రాష్ట్రంలో ఇని న్న రకాలైనటువంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టగలిగామన్నారు. గతంలో అధికారంలో ఉన్న చంద్రబాబునాయుడు తన పరిపాలనలో ఏనాడు కూడా పేదవారికి మంచి చేసిన దాఖలాలు లేవని, మంచి చేయకపోగా పేదవారిని జన్మభూమి కమిటీల ద్వారా పీక్కు తినే వారని తెలియజేశారు. ఎన్నికల ఆసన్న సమయంలో జగనన్న ను ఆశీర్వదించి మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమూల్యరెడ్డి, మండల కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, శ్రీనివాస నాయుడు, సర్ప ంచ్ శైలజ శివ శంకర, వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నూతన తారురోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్‌లకు బహుమతులు - ఎమ్మెల్యే సిద్దారెడ్డి

తనకల్లు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం నందు వందనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలో ఉత్తమ సేవలు అందిం చిన గ్రామ వాలంటీర్‌లకు నగదు బహుమ తులతో పాటు వారి సత్కరించడం జరిగింది. ఈ వందనం కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే తాను పాదయాత్రలో ఇచ్చిన ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకొని అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారన్నారు. వీట న్నింటిని కూడా గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా వాలంటీర్ ద్వారా ప్రతి పథకాన్ని అమలుపరుస్తున్నారన్నారు. ప్రతి వ్యక్తి యొక్క అవసరాలు తెలుసుకొని వారికి ఏమి అవసరమో తక్షణమే ప్రభుత్వం నుండి అందజేయడంలో వాలంటీర్ ముందుంటారన్నారు. వాలంటీర్‌ల సేవలను గుర్తించి ప్రభుత్వం ప్రతి ఏడాది కూడా ఉత్తమ సేవల ందించిన ప్రతి ఒక్కరికి కూడా సేవ వజ్ర, సేవారత్న, సేవా మిత్ర అవారులతో సత్కరించుకుంటున్నామన్నారు. రాబోవు రోజుల్లో వాలంటీర్ లు అందరూ జగనన్న చేపట్టిన ప్రతి కార్యక్రమం కూడా ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ఉత్సాహంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, పూల నరసింహులు, మండల అధికారులు, సిబ్బంది, జెడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, కోఆప్షన్ సభ్యులు, ఎంపిటిసిలు, మండల కన్వీనర్‌లు, జేసిఎస్ ఇన్‌చార్జ్‌లు, సర్పంచ్‌లు, వివిధ శాఖల చైర్మెన్‌లు, డైరెక్టర్‌లు,మాజీ ప్రజాప్రతినిధులు,పోలింగ్ బూత్ మేనేజర్‌లు, సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారథులు, కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, పెద్దఎత్తున వాలంటీర్‌లు మరియు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నగదు బహుమతులు అందుకుంటున్న గ్రామ వాలంటీర్‌లు

జర్నలిస్ట్‌పై దాడి చేయడం అమానుషం
- రహదారిపై రాస్తారోకో నిర్వహించిన అఖిలపక్ష నాయకులు

తనకల్లు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

అనంతపురం జిల్లాలోని రాప్తాడులో ఈ నెల 18 ఆదివారం జరిగిన సిద్ధం సభకు వెళ్ళిన ఆంధ్ర జ్యోతి ఫోటోగ్రాఫర్ జర్నలిస్ట్ శ్రీకృష్ణపై దాడికి పాల్పడటం అమాను షం అని, ఈ దాడికి పాల ్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంగళవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై అఖిలపక్ష నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ శ్రీకృష్ణపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని తహసిల్దార్ సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావుకు వినతీపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్‌రెడ్డి, రాజారెడ్డి, జనసేన ఎంపిటిసి అమర్‌కార్తికేయ,మహబూబ్‌భాషా, సరోజమ్మ, మంజు, వార్డు మెంబర్ దామోదర, రైతు సంఘం నాయకులు శివన్న, వెంకటరమణ, చిన్నప్ప, గిరిజన నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై బైఠా యించి నిరసన తెలుపుతున్న విలేకరులు, వామపక్ష నాయకులు

ఏ.కొత్తపల్లిలో తాగునీటి ఎద్దడి
- ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

అమడగూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండలంలోని ఏ.కొత్తపల్లి గ్రామంలో తాగునీటి ఎద్దడి నెలకొంది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత మూడు రోజులుగా తాగునీటి బోర్లు రిపేరు రావడంతో తాగునీరు అందుబాటులో లేక గ్రామస్తు లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. బిందెడు నీరు కావాలంటే గ్రామానికి చు ట్టూ ఒక కిలోమీటర్‌పైనే వెళ్ళి తెచు ్చకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోర్లను మరమ్మతు చేయించి తాగునీటి కష్టాలను తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బిందెలతో నీరు తెచ్చుకుంటున్న దృశ్యం

22న శ్రీగంగమ్మతల్లి విగ్రహప్రతిష్ఠ

అమడగూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండలంలోని సాగలివారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ఈ నెల 22వతేదీన శ్రీగంగమ్మతల్లి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం గణపతిపూజ, నవగ్రహపూజ హోమాలు, జలాదివాసము, దాన్యదివాసము, షయాదివాసము, పుష్యాదివాసము, తీర్థప్రసాద వినియోగం, 22వతేదీ గురువారం శ్రీగంగమ్మతల్లి విగ్రహప్రతిష్ఠ అభిషేకాలు, అలంకరణలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించ ను న్నారు. ఈ కార్యక్రమాలకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్మాణదాతలు వై.రామచంద్రారెడ్డి, నంజనప్ప, ఏ.కృష్ణమూర్తి, పి.రామచంద్రయ్య, కె.రంగన్న, కె.వెంకటేష్, కె.శ్రీని వాసులు, ఎం.హనుమంతప్ప, ఎం.లక్ష్మినారాయణ, ఎం.గోవిందమ్మ, కె.నారాయణమ్మ, సాధువారిపల్లి దేవరంక ఆకులవారిపల్లి గ్రామస్తులు కోరారు.

15లీటర్లు నాటుసారా ఊట ధ్వంశం,2లీటర్ల స్వాదీనం

తలుపుల,ఫిబ్రవరి20,ప్రభాతవార్తః

మండలపరిదిలోని భూపతివారిపల్లి గ్రామ శివారులో తలుపుల ఎస్,ఐ దిలీప్‌కుమార్ తన సిబ్బందితో దాడి చేయగా 15లీటర్లు నాటుసారా ఊటను ధ్వంశం చేసి 2లీటర్ల స్వాదీనం చేసుకున్నారు.పోలీసులకు అందిన సమాచారం మేరకు దాడి చేయగా నిందితుడు తుమ్మిశెట్టి వెంకటేష్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్,ఐ దిలీప్‌కుమార్ తెలిపారు.

అనారోగ్యంతో ఆర్‌డబ్ల్యుఎస్ ఉద్యోగి మృతి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని ఆర్‌డబ్ల్యుఎస్ ఉద్యోగి జనార్ధన్ అనారోగ్యంతో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. జనార్ధన్ ఎంతో మ ందికి స్ఫూర్తి దాయకంగా తాడిపత్రి పట్టణంలో మార్గదర్శకంగా వుండేవాడన్నారు. అతని మరణవార్త విన్న బంధువులు, స్నేహితులు శోఖస ముద్రంలో మునిగిపో యారు. జనార్ధన్ మృతి ఎంతో బాధగా వుందని బంధువులు, స్నేహితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాల యంలో విధులు నిర్వహిస్తున్న వారందరు ఆయనకు నివాళులు అర్పించారు.

మృతి చెందిన జనార్ధన్ (ఫైల్‌ఫోటో)

పి.నారాయణపురంలో జగనన్న సురక్ష ఫేస్‌టు..
- ముఖ్య అతిథిగా ఎంపిపి నారాయణరెడ్డి సర్పంచు కె.హనుమంతరెడ్డి

కూడేరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

.పి.నారాయణపురం గ్రామ సచివాలయం సర్పంచు హనుమంతరెడ్డి అధ్యక్షతన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. యం. నారాయణరెడ్డి, ఎంపిపి ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. ప్రభుత్వ వైద్య అధికారిని డాక్టర్ కృష్ణ సౌమ్యరెడ్డి, స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ కుముద, చెవి, ముక్క, గొంతు ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ అర్జున్, కం టి వైద్య నిపుణులు డాక్టర్ యస్.సోఫియా, హాజరు కావడం జరిగింది. జగ నన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము ఓపి.421 మందికి వైద్య పరీక్షలు నిర్వ హించి చికిత్స చేయడం జరిగింది. జగనన్న కంటి వెలుగు కింద 36 మం దికి కంటి చూపు అద్దాల రాసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంకు వైద్య సిబ్బంది, హెల్త్ సూపర్‌వైజర్ ఎ.రవీంద్ర రేష్మ, శిరీనా, మీనా, రాణి ఈస్తే ర్, లోకేశ్వరి, యంయల్‌హెచ్‌పిలు, సుజాత, సావిత్రి, వసుందర, భాగ్య, సుశీల, మాధవి, ఏఎన్ఎంలు ఆశలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

బిపి చెక్ చేపించుకుంటున్న ఎంపిపి నారాయణరెడ్డి సర్పంచు హనుమంతరెడ్డి

నూతన డిఈఓకు శుభాకాంక్షలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

నూతనంగా పదవి బాధ్య తలు చేపట్టిన అనంత పురం జిల్లా విద్యాశాఖ అధికారి బి. వరలక్ష్మిని ఎస్‌టియు జిల్లా నాయకత్వం మంగళవారం మ ర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు రమణారెడ్డి, రామాంజినే యులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర్యుడు, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, సిపిఎస్ కన్వీనర్ రవి, ఎస్‌టియు జిల్లా నాయకులు శ్రీనివాసులు, ఓబులేసు, ఆదినారాయణ, మల్లికార్జున,రమేష్, రామకృష్ణ, చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పండుగలా వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ, వాలంటీర్లకు సన్మానం
- ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి

నార్పల రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మహిళల అభ్యున్నతి, ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సెవెన్ హిల్స్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం వైఎస్ఆర్ ఆసరా నాల్గవ విడత చెక్కు పంపిణీ కార్యక్రమం మంగ ళవారం పండుగలా సాగింది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త శంకర్‌నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాంబశివారెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు డ్వాక్రా రుణమాఫీ చేస్తానని చెప్పి మోసం చేశారన్నారు. 2019 ఎన్నికల ముందు జగనన్న ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతల్లో డ్వాక్రా రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. మండలంలో ఆసరా ద్వారా 9.51 కోట్ల రూపాయలు నేరుగా మహిళల ఖాతాల్లో జమ అయ్యిందన్నారు. ఇప్పటి వరకు నాలుగు విడతల్లో 1,058 సంఘాలకు దాదాపు 38.14 కోట్ల రూపాయలు వైఎస్ఆర్ ఆసరా కింద అందినట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే మరోసారి జగన న్నను ముఖ్య మంత్రిని చేసుకుందామన్నారు. నిరుపేద కుటుంబం నుండి వచ్చిన వీరాంజినేయులును జగనన్న సమన ్వయకర్తగా నియమించారని రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. శంకర్‌నారాయణ మాట్లాడుతూ ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో చంద్రబా బునాయుడు చేస్తున్న హామీ లన్నీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహిళలకు సముచిత స్థానాన్ని కల్పించారన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగనన్న ను మరోసారి ముఖ్య మంత్రిని చేసుకుంటే రాబోయే రోజుల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. వీరాంజినేయులు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముఖ్యమ ంత్రి వైఎస్ జగన్ ఆదర్శంగా నిలిచారన్నారు. వైసిపి ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేశారన్నారు. చంద్రబాబు నాయుడు తాను ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా జగనన్న నెరవేస్తున్న హామీలపై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. అనంతరం మహిళా సంఘా లకు చెక్కు పంపిణీ చేసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

వాలంటీర్ల సేవలు అమూల్యం : సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థతో ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు అందుతుండడమే కాకుండా అవినీతి రహిత పాలన అందించడం జరుగుతోందని ఆలూరు సాంబశివారెడ్డి. ఎం. వీరాంజినేయులు, శంకర్‌నారాయణ తెలిపారు. వాలంటీర్ల సేవలను గుర్తించి ప్రభుత్వం సేవా పురస్కారాల కింద వాలంటీర్ జి.రాజుకు సేవా వజ్ర కింద 45 వేలు, 5 మందిక సేవారత్న కింద 25 వేలు, 272 మందికి సేవామిత్ర కింద 15 వేల రూపాయల చొప్పున ఒక్కొక్కరికి ప్రోత్సాహక బహుమతి అందచేయడంతో పాటు వాలంటీర్లకు బ్యాడ్జ్ అందచేసి శాలువాతో సత్కరించారు. జగనన్న పరిపాలనలో ప్రజలకు సేవ చేసే అదృష్టం రావడం ఎంతో సంతోషంగా వుందని సంక్షేమ పథకాలు ప్రజల ఇంటి వద్దకే చేరవేయడంతో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని వాలంటీర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఇ రాష్ట్ర డైరెక్టర్ నిట్టూం రఘునాథ్‌రెడ్డి, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, సొసైటీ బ్యాంక్ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, ఎస్‌విఎన్ సూ ్గల్ చైర్మన్ సంజీవరెడ్డి, మండల అధికారులు, వైసిపి కార్యకర్తలు, మహిళా సంఘాలు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న డ్వాక్రా మహిళలు

వాలంటీర్‌కు అవార్డు అందచేస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఔదార్యం

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

తాడిపత్రి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 18,891 మంది విద్యార్థులకు బాలల బీమా ఇన్సూరెన్స్ పథకం 2024 విదా ్య సంవత్సరానికి సంబంధించి 95 వేల రూపాయలను చెల్లించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆ మొత్తాన్ని మంగళవారం పట్టణంలోని వైకాపా కార్యాలయంలో యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి తాడిపత్రి, యాడికి, పెద్దవడుగూరు, పెద్దపప్పూరు మండలాల ఎంఇఒలకు అందచేశారు.

అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే మరోమారు జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందాం - కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే మరోమారు జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని 4వవార్డులో పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటూ ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో మరోమారు వైకాపాను ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

తాగునీటి బోర్లను పరిశీలించిన అధికారులు

వార్త ప్రభావం

పుట్లూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండలంలోని చింతకుంట గ్రామంలో తాగునీటి సమస్యపై ఈ నెల 18న వార్త దినపత్రికలో క"న్నీటి""చింత"కుంట అనే కథకానికి అధికారులు స్పందించారు. గ్రామంలో తాగునీటి బోర్లను ఆర్‌డబ్ల్యుఎస్ ఇన్‌స్పెక్టర్ నాయుడు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రంగనాథ, పంచాయతీ సర్ప ంచు శివరామయ్యతో కలిసి క్షే త్రస్థాయిలో పరిశీలించారు. భూగర్భ జలాలు పూర్తిగా తగ్గిపోవడంతో నీటి కొరత ఏర్పడిందని, ఆ శాఖ ఎఇ రామ లింగారెడ్డితో చర్చించారు. నీటి సమస్యను తీర్చేందుకు నూతన బోరు వేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తాగునీటి బోరును పరిశీలిస్తున్న అధికారులు

కుమార్తె కనబడలేదని ఫిర్యాదు

పుట్లూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండలంలోని శనగలగూడూరు గ్రామానికి చెందిన శ్రీరంగ అనే వ్యక్తి తన కుమార్తె కనబడలేదని మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఉదయం నుండి తన కుమార్తె కనపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

విలేకరిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం
-బిజెపి జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్‌యాదవ్

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

రాప్తాడులో నిర్వహించిన బహిరంగసభలో కవరేజ్‌కు వెళ్లిన ఆంధ్రజ్యోతి విలేకరిపై కొందరు అల్లరి మూకలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్‌యాదవ్ పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా స్వేచ ్ఛను హరిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియాపై దాడులు చేయడం దుర్మార్గమై ్నచర్యన్నారు. ఇటువంటి దాడులను ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాలన్నారు. బహిరంగసభలో పోలీసులు వుండి కూడా అల్లరి మూ కలు విలకరిపై దాడులకు దిగడం సరైందికాదన్నారు. ఒకవేళ వ్యతిరే కంగా వార్తలు కవర్ చేసిన వారిపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కోవాలే తప్పా ఇటువంటి దాడులకు పాల్పడడం సరైందికాదన్నారు. విలేకరిపై దాడులకు పాల్పడిన వారిపై కేస్లు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

పోతుల గం

04ATP20_04ATP20.qxd 20-02-2024 PM 11:20 Page 1

పట్టణ టిడిపి మైనార్టీ అధ్యక్ష, కార్యద్శులుగా పకిర్ జావిద్, మహాల్దన్ నిసార్

రాయదుర్గం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

రాయదుర్గం పట్టణ తెదేపా మైనార్టీ అధ్యక్షుడుగా పకిర్ జావిద్‌ను, కార్యదర్శిగా మహాల్దర్ నిసార్‌ను నియమించినట్లు మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళ వారం తెదేపా కార్యాలయంలో ఆయన పట్టణ మైనార్టీ సెల్ కమిటిని నియమించి నియామన పత్రాలు అందించారు. వీరితోపాటు ఉపాధ్య క్షులుగా చౌదరి షఫీ, కే.అహమ్మద్ హుస్సేన్, యమించారన్నారు. కార్యనిర్వాహక కార్యదర్శులుగా షేక్ ఇస్మాయిల్, పుంగనూరు ఇబ్రహీం, ఫకిర్ జక్రియలను నియమించారు. ఈ సందర్భంగా ఎంపికైన అధ్య క్షుడు, ఉపాధ్యక్షులు సభ్యులు కాలవ శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలి పారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకుర వడా నికి తాము శక్తివంచన లేకుండా కృషిచేస్తామని, కాలవ శ్రీనివాసులను ఎమ్మె ల్యేగా గెలిపించుకుంటామని, నియోజకవర్గంలో తెలుగుదేశం జెండాను ఎగు రవేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియో జకవర్గం మైనార్టీ అధ్యక్షులు కడ్డిపుడి మహబూబ్‌బాషా, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు జమీల్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి ఇనాయత్‌బాషా, మరెంపల్లి ఉస్మాన్, ఖలందర్ తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందిస్తున్న మాజీమంత్రి కాలవ

పకిర్ జావిద

మహాల్దర్ నిసార్

త్రాగునీరు పారిశుద్ధ్యంపై దృష్టి సారించండి

- మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి - సమస్యలపై కమిషన్‌కు మెమోరాండం

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

నగరంలో తాగునీరు పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని మాజీ శాసన సభ్యులు వైకుంఠంప్రభాకర్‌చౌదరి అనంతపురం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనం తపురం ముఖ్య కేంద్రంలో గత నాలుగు రోజులుగా ప్రారంలో భాగంగా పర్యటిస్తున్నామని, ప్రజల నుంచి ఉవ్వెత్తున వ్యక్తిగత అర్జీలు వచ్చాయని, గత నెల రోజులుగా నీళ్లు రావడంలేదని, పారిశుద్ధ్యం లోపించి సీజనల్ వ్యా ధులు వచ్చే ప్రమాదం ఉందని, నగరంలో పలుచోట్ల రోడ్లపై గుంతలు, చిన్నచిన్న సందుల్లో గుంతలతో వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతు న్నారని, పన్నులు కడుతున్న ప్రజలకు కనీసం సౌకర్యాలు కల్పించడం అది కారుల బాధ్యతన్నారు. అడిగేవారు లేకపోతే చేసేవారు కూడా ఉండరని, ఒకప్రశ్నకు సమాధానంగా చెప్పారు. మేయర్ అందుబాటులో లేకపోవడం వల్ల కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చామన్నారు. పిఎబిఆర్ డ్యాంలో సమ్మర్ స్టోరేజ్, వేసవికి ముందుగానే నిల్వ ఉంచుకోవాలని కమిషనర్‌కు సూచించడం జరిగిందన్నారు. నగరంలో 1200 కోట్ల అభివృద్ధి చేశ్తా మంటున్నారని అది ఎక్కడ కనిపించడం లేదన్నారు. కేంద్రంలో నిధులు విడుదల కావాలంటే గత ఏడాది బడ్జెట్‌లో అప్రూవల్ అయితేనే వస్తాయని గతంలో కేంద్రమంత్రి వెంకయ్య నాయు డని, గడ్కరీలను కలిసి నిధులు విడిచి విడుదల చేయించామని ఆ నిధులతోనే వీరు సుభాష్‌రోడ్డు, బ్రిడ్జి నిర్మించాలని పేర్కొ న్నా రు. గత టిడిపి ప్రభుత్వంలో నగరంలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ వైసీపీ ప్రభు త్వంలో జరిగిన అభివృద్ధి ఏది లేదన్నారు. దేవళ్ల మురళీ, మారుతి కుమార్‌గౌడ్, డాక్టర్ లక్ష్మి ప్రసాద్, మాజీ కార్పోరేటర్లు ఆదినారా యణ, సరిపూటి రమణ, నటేష్ చౌదరి, రంగాచారి రాజారావ్, సీసాల శీన, ఉమామహేష్ శుభాష్ చంద్రబోస్, విజయశ్రీ రెడ్డి, శివబాల జానకీ, రాధా దేవి, షరీన, నేతి జయలక్ష్మి, సరళ, వన్నూరప్ప, సంఘ తేజస్విని, మార్కెట్ మహేష్, మనో హర్, గోపా ల్‌గౌడ్, జేఎం బాష్పా, సురేంద్ర, సైఫుద్దీన్, గంగవరం బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నేతలు

అనంతపురంలో భీష్మ ఏకాదశి సంబరాలు

అనంతపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో గంగపుత్ర కమ్యునిటీ హాల్‌లో బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భీష్మ ఏకాదశి సంబరాలు నిర్వహించారు. ఈ సం దర్భంగా బెస్త సేవా సంఘం నాయకులు మాట్లాడుతూ.. భీష్ముడు గంగ పుత్రుడు, భీష్ముడు లేకుంటే మహాభారతం లేదు. భీష్ముడు తన తండ్రి కోసం భీష్మ ప్రతిజ్ఞ చేసి ఆజన్మాంతరం బ్రహ్మచారిగా ఉండిపోయాడన్నారు. శ్రీరాముడు కేవలం తండ్రి మాట కోసం 14 సంవత్సరములు మాత్రమే రా జ్యాధికారాన్ని కోల్పోతే, భీష్ముడు కౌరవ సామ్రాజ్యానికి పట్టాభిషిక్తుడు కావా ల్సింది, తండ్రి సంతనుడికి ఇచ్చిన మాటతో కలకాలం రాజ్యాధికారానికి దూర ంగా ఉండిపోయాడన్నారు. భీష్ముడు సమాన బలంగల వారితోనే యు ద్ధం చేస్తాడన్నారు. భీష్ముడు ఎంతో దూర దృష్టి కలవాడు కురుక్షేత్ర మన మహా సంగ్రామం జరుగుతుందని ముందే తెలిసినవాడు. ధర్మం పాండవుల వైపు ఉన్నప్పటికిని కౌరవుల వైపున ఉండడానికి కారణం వారి ఏలు బడిలో ఉండి వారి పెట్టిన తిండి తిన్న దానికి విశ్వాసపాత్రుడిగా కౌరవుల వైపున నిలబడి చరిత్ర కెక్కాడు. తన చావు ముం దే తెలిసిన భీష్ముడు పాండవులకు ప్రాణదానం చేసిన మహాధాత అ న్నారు. కార్యక్రమం బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కెవి. రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సంబరాలకు బెస్త సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశ్వర్థ నారా యణ, బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ తిప్పమాంబ, జిల్లా నాయకులు బాలసుబ్రహ్మణ్యం, చంద్రబాబు, నాగేంద్ర, బాలన్న, కె.శ్రీనివాసులు రమేష్, నారాయణ స్వామి, నాగరాజు, శ్రీని వాసు లు, చెరుకు బి.శ్రీనివాసులు, మహిళా విభాగం నుంచి రాజేశ్వరి, జ్యోతి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం జిల్లా మత్స్య సహకార సంఘానికి ఏర్పడిన త్రిసభ్య కమిటీ సభ్యులకు ఘనంగా సన్మానించారు.

మాట్లాడుతున్న బెస్త సేవా సంఘం నేతలు

అనుమతులు లేకుండా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ఎడిపై స్కూల్ ఫైన చర్యలు తీసుకోవాలి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

అనుమతులు లేకుండా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న ఎడిపై వరల్డ్ స్కూల్ పైన చర్యలు తీసుకోవాలని నగరంలో ఏర్పాటు చేసిన ఎడిపై వరల్డ్ స్కూల్ ప్లెక్సీలను తొలగించాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షత కార్యదర్శిలు రమణయ్య కుళ్లాయిస్వామి ఎస్ఎఫ్ఐ జిల్లా కా ర్యదర్శి బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురే ష్ యాదవ్ మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో నిబంధనలకు విరు ద్ధం గా అనుమతులు లేకపోయినా ఎడిపై ఓల్డ్ స్కూల్ పేరుతో ముందస్తుగా అడ్మిషన్లు నిర్వహిస్తూ నగరంలో పెద్ద పెద్ద హోర్డింగ్‌లో ప్రచార ప్లెక్సీలు ఏర్పాటు చేశారని మం డి పడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నగర అధ్యక్ష, కార్యదర్శి లు మంజునాథ్, ఉమా మహేష్ నాయకులు హరికృష్ణ, నారాయ ణస్వామి, పవన్ వంశీ ఆనంద్ ప్రసన్న సునీల్ ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్దు భీమేష్ సోము వీరు మతేష్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందించే దిశగా రాయలసీమ జిల్లాల స్థాయి యూత్ పార్లమెంట్ ఫెస్టివల్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

నెహ్రూ యువ కేంద్రం అనంతపురం, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ, భారత ప్రభుత్వం యువతలో నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చేయాలని లక్ష్యంతో యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ వర్చ్యువల్ పద్ధతిలో రాయలసీమజిల్లాలు అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య, కడప, కర్నూల్, నంద్యాల, చిత్తూర్, తిరుపతికు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువతకు ఉద్దేశించి అనంతపురం నగర మున్సిపల్ డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి యువత రాజకీయాల్లోకి వస్తేనే సాధ్యమవుతుందని చెప్పారు. యువత రాజకీయాల్లోకి, దేశ నిర్మాణం సామాజిక అభివృద్ధి, మ హిళ సాధజకార వంటి అంశాలపై యువత వారి సందేశాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి మణికంఠ, జాతీయ యువజన అవార్డు గ్రహీత బి సాటి భారత్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత జీవన్‌కుమార్, ఆంధ్రప్ర దేశ్ విశ్వవిద్యాలయం అధ్యపకు రాలు ప్రణతి, ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన 16 మంది యువతను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య

అనంత రూరల్ మండల జనరల్ ప్రధాన కార్యదర్శిగా నీరుగంటీ నారాయణరెడ్డి

అనంతపురం రూరల్,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల జనరల్ ప్రధాన కార్యదర్శిగా అనంత రూరల్ మండలం కట్టకిందపల్లి పంచాయితీకి చెందిన సీనియర్ నాయకులు నీరుగం టీ నారాయణరెడ్డిని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రతిపాధి ంచడంతో ఆయన ప్రతిపాధన మేరకు పార్టీ అధిష్టనం కట్టకిందపల్లి పంచా యితీకి చెందిన సీనియర్ నాయకులు నీరుగంటీ నారాయణరెడ్డిని ఎంపిక చేసినట్లు ఎమ్మెల్యే కార్యాలయం వారు తెలిపారు. ఈ సందర్భంగా నీరుగంటీ నారాయణరెడ్డి మాట్లాడుతూ నేను వైఎస్సా ఆర్ హయంలోను అదే విధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ ఏర్పాటు చేసినప్పటీ నుంచి పార్టీ అభివృద్ధి కోసం నేను చేసిన సేవాలను ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, పార్టీ అధిష్ట నం గురించి నామీద నమ్మకంతో నన్ను రూరల్ మండల జనరల్ ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేయడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అనంత రూరల్ మండలంలోని నాయ కులు, కార్య కర్తల సమస్యలను పార్టీ దృష్టికి తీసుక పోయి రూరల్ మండలంలోని నాయకు లను, కార్య కర్తల ను, ప్రజలను కలుపుకుని పార్టీని మరింత బలో పేతం చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. నా ఎంపికకు సహకరించిన ఎమ్మెల్యే తోపు దుర్తి ప్రకా ష్‌రెడ్డికి, జిల్లా అధ్యక్షులు ఫైల్లా నరసింహయ్యకు, మండల అధ్యక్షులు రాధమ్మ ధనుంజయ యాదవ్‌కు, రూరల్ నాయకు లకు, కార్య కర్తలకు అందరికి కృతజ్ఞతాలు తెలియజేయడం జరుగుతుందని నీరుగంటీ నారాయణరెడ్డి తెలిపారు.

నీరుగంటీ నారాయణరెడ్డి

అనంత రూరల్ మండల కార్యదర్శిగా వై.అంజనరెడ్డి

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల కార్యదర్శిగా అనంత రూరల్ మండలం సోమ లదొడ్డి పంచాయితీకి చెందిన నాయకులు వై.అంజనరెడ్డి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రతిపాధించడంతో ఆయన ప్రతిపాధన మేరకు పార్టీ అధిష్టనం సోమలదొడ్డి పంచాయితీకి చెందిన నాయకులు వై.అంజనరెడ్డిని ఎంపిక చేసినట్లు ఎమ్మెల్యే కార్యాలయం వారు తెలిపారు. ఈ సందర్భంగా వై.అంజనరెడ్డి మాట్లాడుతూ నేను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ ఏర్పాటు చేసినప్పటీ నుంచి పార్టీ అభివృద్ధి కోసం నేను చేసిన సేవాలను ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, పార్టీ అధిష్టనం గురించి నామీద నమ్మకంతో నన్ను రూ రల్ మండల కార్యదర్శిగా ఎంపిక చేయడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అనంత రూరల్ మండలంలోని నా యకులు, కార్యకర్తల సమస్యలను పార్టీ దృష్టికి తీసుక పోయి రూరల్ మండలంలోని నాయకులను, కార్యకర్త లను, సోమలదొడ్డి గ్రామంలోని ప్రజలను కలుపుకుని పార్టీని మరింత బలో పేతం చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. నా ఎంపికకు సహకరించిన ఎమ్మె ల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి, జిల్లా అధ్యక్షులు ఫైల్లా నర సింహయ్యకు, మండల అధ్యక్షులు రాధమ్మ ధనుంజ య యాదవ్‌కు, రూరల్ నాయకులకు, కార్యకర్తలకు అం దరికి కృతజ్ఞతాలు తెలియజేయడం జరుగుతుందని వై.అంజనరెడ్డి తెలిపారు.

వై.అంజనరెడ్డి

రాజ్యాధికారమే బిసిల అంతిమ లక్ష్యం - బిసిల ఆత్మీయ సమావేశంలో కేశన శంకర్‌రావు

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

రాజ్యాధికారమే బిసిల అంతిమ లక్ష్యంగా ముందుకెళ్దామని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంక ర్‌రావు పిలుపునిచ్చారు. బిసిల ఆత్మీయ సమావేశాన్ని నగరంలోని జడ్పి సమా వేశ మందిరంలో మంగళవారం నిర్వ హించారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జోగి రాజేంద్ర అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్‌రా వు, రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎస్తార్ నాగభూషణం, బిసి సంఘాల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిసి రమేష్‌గౌడ్, యువజన సంఘం రాష్ట్రఉపాధ్యక్షు లుదా ర్వకా శీను తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. రాష్ట్రంలో బిసిలను ఓటు బ్యాంకుగా చూస్తున్నారని, బిసిలను ఎదగనివ్వకుండా ఆదిపత్య కుల పార్టీలు చేస్తున్నాయన్నారు. బిసిలంతా చైత న్యవంతులై రాజకీయంగా ఎదిగేలా పని చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో పలువురు నేతలతోపాటు పెద్ద ఎత్తున బిసిలు పాల్గొన్నారు.

బిసి నేతలను సత్కరిస్తున్న నాయకులు

బిసి నేతలను సత్కరిస్తున్న నాయకులు

కల్యాణమస్తు షాదీతోఫాలను సద్వినియోగం చేసుకోండి

పుట్టపర్తి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వర్గాలకు దివ్యాంగుల కుటుంబాలలోని ఆడ పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న కల్యాణ మస్తు, షాదీతోఫా పథకం మొత్తాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నందు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి డిసెంబర్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించే బృహత్తర కార్యక్రమాన్ని బటన్ నొక్కి ప్రారంభించగా, పుట్టపర్తికలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాలు నుండి ప్రత్యక్ష ప్రసారం ద్వారా జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, వైస్ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి, ఆహుడా చైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్ తదితరులతో కలసి వీక్షించారు. అనంతరం శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగాఈ త్రైమాసికంగాలో 416 మంది లబ్ధిదారులకు రూ.3.10 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. ఈ మొత్తాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలకుజమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించే ఈ సాయంను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని, నూతనంగా ప్రారంభించిన తమ జీవితాలను ఆనందనిలయాలుగా మార్చుకోవాలని ఆకాంక్షించారు.

వీడియో కాన్ఫరెన్స్‌హాలులో ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు

లబ్ధిదారులకు మెగా చెక్‌ను అందిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

ముస్లిం మైనార్టీల అభివృద్ధికి తేదేపా కృషి

- కోటి రూపాయల ఖర్చుతో మసీదుల మరమ్మత్తులు - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

- 18వ డివిజన్ గుల్జార్ పేటలో ఇంటింటికి ప్రచారం - మైనార్టీల నుంచి అనూహ్య స్పందన

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ముస్లిం మైనార్టీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవ ుతుందని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకం ్‌చౌదరి పేర్కొన్నారు. మంగళవారం 18వ డివిజన్ గుల్జార్ పేటలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ, ప్రభుత్వ వైఫల్యా లను వివరిస్తూ కరపత్రాలు అందించి ప్రచారం నిర్వహించారు. ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఈసందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. టిడిపి, జనసేన బలపరిచిన అభ్యర్థిని అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని, నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా రూపు దిద్దుతా మని, ఎన్నికలు ఇక 45 రోజుల్లో రానున్నాయని, గెలిపించాలని పేర్కొ న్నారు. నగరంలో కోటి రూపాయల ఖర్చుతో మసీదుల నిర్మాణం, మర మ్మ త్తులు చేపట్టామని, మైనార్టీల అభివృద్ధికి గత టిడిపి ప్రభుత్వం అనేక పథకాలు చేపట్టిందని గుర్తుచేశారు.

.తేదేపా తోనే అభివృద్ధి సాధ్యం : .తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్య మని, వచ్చే రెండు నెలల్లో తెలుగుదేశం ప్రభుత్వం రానుందని నగరం ఓలని ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తోపాటు, బంపింగ్‌యార్డును దూరంగా తరలిస్తామన్నారు. గత మా ప్రభుత్వ ంలోనే నగర అభివృద్ధి సాధ్యమైందని, వైసీపీ నాలుగు సంవత్సరాలు 11 నెలల కాలంలో చేసిందేమీ లేద న్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజీవ్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు సాలార్‌బాషా, తలారి ఆదినా రాయ ణ, దేవళ్ల మురళీ, రమణ, డాక్టర్ లక్ష్మిప్రసాద్, జేయం బాషా, పరమేష్, వన్నూరప్ప, నారాయణస్వామి యాదవ్, రాజారావు, సుధాకర్ యాదవ్, మారుతి కుమార్‌గౌడ్, సైఫు ద్దీన్, పరందామయ్య, షణ్ముఖ, మార్కెట్ మహే ష్, స్వప్న, విజయ శ్రీరెడ్డి, సంఘ తేజస్విని, కృష్ణవేణి, సర ళ, జానకి, సుజాత, వసుంధర, హసీనా, షరీనా, మేడ మణమ్మ, కందుకూరి రాధ, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

జర్నలిస్టు పై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

జర్నలిస్టు పై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి జర్నలిస్టుల పై దా డులు దౌర్జన్యలను అరికడుతూ పత్రికా సేచ్ఛను ప్రజాస్వామ్యాన్ని కాపాడా లని మంగళవారం బుక్కరాయసముద్రం మండల జర్నలిస్టుల సంఘం సభ్య లు తహశీల్దార్ హనుమంతునాయక్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సంద ర్భంగ జర్నలిస్టు సంఘం సభ్యలు మాట్లడుతూ ఈ నెల 18న రాప్తాడు మం డల కేంద్రంలో నిర్వహించిన సిద్ధం సమావేశానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి హాజరైయిన విషయం తెలిసిందే,జమావేశం జరుగుతున్న తరణంలో ఓ దినపత్రికా విలేకరి ఫోటోలు తీస్తుండగా కొందరు రౌడీమూకలు దాడిచేసి గాయపరచిన వారిని వెంటనే అరెస్టుచేసి చట్టపరమైన చర్యలుతీసుక ోవాలని ప్రభుత్వన్ని డిమాండుచేశారు.జర్నలిస్టులు ప్రభుత్వనికి ప్రజలకు వారధులగా పాత్రికేయులు విధులు నిర్వహిస్తూ ప్రజల సమస్యలను అదికార యంత్రంగం ద్వారా ప్రభుత్వనికి తెలియజేయటం జరుగుతుందన్నారు.రాజ కీయాలకు అతీతంగా సమాజాబి వృద్ధికి పాటుపడు తున్న పాత్రికే యులపై దా డులు దౌర్జన్యాలకు చేయటం ఎంతవరకు సమజం శమన్నారు. ఇటీవల కాలంలో పాత్రికేయులపై దాడులు దౌర్జ న్యాలు అధికం అయ్యాయ న్నారు .ఈ కార్యక్రమంలో జర్న లిస్టుల సంఘం మండల ప్రధా నకార్య దర్శి జి.నారాయణస్వామి (వార్త), సభ్యలు జి.శశిభూ షణ రెడ ్డి(ఆంధ్రజ్యోతి), లక్ష్మి నారాయణ (ఈనాడు), సి.పెద్దన్న (ప్రజాశక్తి) ,పి.రవి(సూర్య), వెంకటేష్(ఎలట్రా నిక్ ఛా నల్) ,జె.క్రిష్ణ ంరాజు (మనం), ఎం.మహాబూబ్‌భాషా(దిజర్నలిస్టు) సభ్యలు పాల్గొన్నారు.

తహవీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మండల జర్నలిస్టులు

పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

అధికారులకు డీఆర్వో రామకృష్ణరెడ్డి ఆదేశం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు, ఓపెన్‌స్కూల్ టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షలపై మం గళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో డీఆర్వో రామకృష్ణరెడ్డి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో పదో తరగతి పరీక్ష లకు 142 సెంటర్లు ఏర్పాటు చేశామని, ఈ పరీక్షలకు 40,063 మంది, ఓపెన్ స్కూల్‌కి సంబందించి 17 సెంటర్లలో పదో తరగతి, ఇంటర్ కలిపి 3749 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని డీఈవో బి.వరలక్ష్మి డీఆర్వోకు వివరించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ.. .విద్యా ర్థులు పరీక్షలు రాయడానికి మంచి వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షలు జరిగే సమ యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీ సుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఏసి గోవిందునాయక్, పోలీసు, వైద్య, విద్యుత్, ఖజానా, రవాణా, తపాల, విద్యాశాఖ, కార్మిక శా ఖ, ఇంటర విద్యాశాఖ, ఓకేషనల్ విద్యాశాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న డీఆర్వో రామకృష్ణారెడ్డి

భౌతిక దాడులు ప్రజాస్వామ్య వ్యవస్థకు తీరని విఘాతం

- మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి

- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన టిడిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి

పామిడి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

సమస్యలు ఏవైనా చర్చల ద్వార పరిష్కరించుకోవాలని భౌతిక దాడులు ప్రజాస్వామ్య వ్యవస్థకు తీరని విఘాతం కలిగిస్తాయని తెలుగుదేశంపార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలు జీమ్స్ హాస్పిటల్ నందు టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై దుండగులు కత్తులతో దాడులకు పాల్పడటం హైయ మైన చర్యగా అభివర్ణి ంచిన ఆసంఘం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి ఈసంఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు మంగళవారం రాత్రి పత్రిక లకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధ్య క్షులుగా ఉన్నటువంటి మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రజలతో మమేకమై పార్టీ నిర్మా ణానికి ఎనలేని కృషి చేస్తూ ప్రజాభ్యున్నతికి పా టుప డుతూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపా దిం చుకున్నారని తెలియజేశారు. భౌతిక దాడులు ప్రజా స్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటివని మర్రెడ్డి శ్రీని వాసరెడ్డిపై దుండగులు కత్తులతో దాడులు చేయటం కారణంగా అక్కడి సంఘమిత్ర హాస్పిటల్ నందు చికి త్స పొందుతున్నారని ఆయన పరిస్థితి విషమం